మౌనంగా ఉన్నారంటే..

సెబీ చీఫ్ మాధవి పురి బచ్ అక్రమాలపై హిండెన్‌బర్గ్ కొత్త సందేహాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బచ్‌పై తాజాగా వచ్చిన అక్రమాల ఆరోపణలపై అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ కొత్త అనుమానాలను లేవదీసింది. ఇంత జరుగుతున్నా మాధవి పురి ఏం మాట్లాడకుండా ఉన్నారంటే ఏదో జరిగే ఉంటుందన్నట్టు వ్యాఖ్యానించింది. ఏమీ లేకపోతే ఎందుకీ మౌనం? అంటూ ప్రశ్నించింది. సెబీ సభ్యురాలిగా ఉన్నప్పుడు ఆయా కంపెనీల నుంచి చెల్లింపులు జరిగాయని, అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు మాధవి పురిపై వస్తున్న విషయం తెలిసిందే. కాగా, అదానీ అక్రమాలపై గత ఏడాది సంచలన రిపోర్టును తీసుకొచ్చిన హిండెన్‌బర్గ్.. ఈ వ్యవహారంలో సెబీ చీఫ్‌గా మాధవి పురి, ఆమె భర్తకూ లింకులున్నాయని గత నెల బయటపెట్టిన సంగతి విదితమే. దీన్ని అదానీ గ్రూప్, పురి దంపతులు కొట్టిపారేశారు.

కార్వీ ఖాతాలు జప్తు

కార్వీ స్టాక్ బ్రోకింగ్, ఆ సంస్థ సీఎండీ సీ పార్థసారథిలకు చెందిన బ్యాంక్-డీమ్యాట్ ఖాతాలు, షేర్లు, మ్యూచువల్ ఫండ్ హోల్డింగ్స్‌ను జప్తు చేయాలని గురువారం సెబీ ఆదేశించింది. దాదాపు రూ.25 కోట్ల బకాయిల వసూలుకుగాను ఈ ఆదేశాలు జారీ చేసింది. క్లయింట్ల నిధులను పవర్ ఆఫ్ అటార్నీ దుర్వినియోగంతో కాజేసిన కేసులో భాగంగానే సెబీ ఈ చర్యలకు దిగింది.

అడ్వాన్స్ ట్యాక్స్‌కు టైమైంది

ఈ నెల 15 దాటితే 15% అదనపు పన్ను భారం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: ట్యాక్స్‌పేయర్లు అడ్వాన్స్ ట్యాక్స్‌కు సమయం ఆసన్నమైంది. సెప్టెంబర్ 15 సమీపిస్తున్నది మరి. ఈలోగా ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికానికి (జూలై-సెప్టెంబర్)గాను అడ్వాన్స్ ట్యాక్స్ చెల్లించకపోతే 15 శాతం అదనపు పన్ను చెల్లింపుల భారం తప్పదు. రూ.10,000, ఆపై మొత్తాల్లో పన్నులు చెల్లించాల్సి వస్తున్న వ్యక్తులు, సంస్థలు ప్రతీ ఆర్థిక సంవత్సరం 3 నెలలకోసారి అడ్వాన్స్ ట్యాక్స్‌లు చెల్లించాలన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈ నెల 15తో రెండో త్రైమాసికం కోసం చెల్లించాల్సిన గడువు తీరిపోతున్నది. దీంతో ఆదాయ పన్ను (ఐటీ) శాఖ వర్గాలు ట్యాక్స్‌పేయర్లను అప్రమత్తం చేస్తున్నాయి. సకాలంలో చెల్లించకపోతే ఆలస్యానికిగాను సదరు మొత్తాలపై వడ్డీలను వసూలు చేస్తారు. ఆర్థిక సంవత్సరంలో ప్రతీ త్రైమాసికం అడ్వాన్స్ ట్యాక్స్‌లను చెల్లించాలి. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్) కోసం జూన్ 15 డెడ్‌లైన్. రెండో త్రైమాసికం కోసం సెప్టెంబర్ 15. మూడు, నాల్గో త్రైమాసికాలకు డిసెంబర్ 15, మార్చి 15 గడువు. ఏటా షెడ్యూల్ ఇలాగే ఉంటుంది.

గురువారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో సీఐఐ నిర్వహించిన పవర్ ప్లాంట్ సదస్సు సందర్భంగా ఈ ఏడాదికిగాను ఎనర్జీ ఎఫీషియన్సీ అవార్డును అందుకుంటున్న రామగుండం ఎన్టీపీసీ ఆపరేషన్ విభాగం జీఎం సింఘూరాయ్, ఏజీఎం మనోజ్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులు

దక్షిణ మధ్య రైల్వే

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

బహిరంగ ఇ-టెండరు ప్రకటన నం. DRM/Works/SC/150-159/2024/OT, తేది: 12-09-2024

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు 10-10-2024న 14.00 గంటల వరకు ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.సం.01: ఇ-టెండరు నం. 150_S_SC_24_OT, పని పేరు: SW-1- చింతల్‌పల్లి: చింతల్‌పల్లి గూడ్స్ షెడ్ అభివృద్ధి, **SW-2: తడికలపూడి:** TPY వద్ద ప్రస్తుతమున్న గూడ్స్ షెడ్‌లో సదుపాయాలకు మెరుగుదల, **SW-3: విష్ణుపురం-మోటుమర్రి:** MTMP వద్ద ప్రస్తుతమున్న గూడ్స్ షెడ్‌లో సదుపాయాలకు మెరుగుదల, (రెండు ప్యాకెట్ల విధానం), **సుమారు టెండరు విలువ:** రూ. 20,21,27,102/- **బయానా:** రూ. 11,60,700/- **పూర్తిచేయు కాలం:** 9 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

క్ర.సం.02: ఇ-టెండరు నం. 151_S_SC_24_OT, పని పేరు: KZJ-KI సెక్షన్: కి.మీ.15 ఫెన్సింగ్ పొడవు కొరకు బెజినల్ 2000తో హై టెన్సిల్ స్టీల్ వైర్ కోటెడ్‌తో ఫిక్స్‌డ్ నాట్ ఫెన్సింగ్ ఉపయోగించి 130 KMPH స్పీడ్ కొరకు ట్రాక్ పొడవున సేఫ్టీ ఫెన్సింగ్/ బౌండరీ వాల్ ఏర్పాటు (ఫేజ్ 1). **సుమారు టెండరు విలువ:** రూ. 3,39,48,422/- **బయానా:** రూ. 3,19,800/- **పూర్తి చేయు కాలం:** 6 నెలలు, **నిర్వహణ కాలము:** 45 రోజులు.

క్ర.సం.03: ఇ-టెండరు నం. 152_N_SC_24_OT, పని పేరు: DEN/North/ అధికార పరిధిలో ఎస్‌సి డివిజన్ (KZJ-BPQ సెక్షన్)లో LC గేట్స్ ప్రతిపాదిత మెరుగుదల. **సుమారు టెండరు విలువ:** రూ. 50,68,841/- **బయానా:** రూ. 1,01,400/- **పూర్తి చేయు కాలం:** 9 నెలలు, నిర్వహణ కాలము: 6 నెలలు.

క్ర.సం.04: ఇ-టెండరు నం. 153_N_SC_24_OT, పని పేరు: KZJ-BPQ సెక్షన్: కి.మీ.15 ఫెన్సింగ్ పొడవు కొరకు బెజినల్ 2000తో హై టెన్సిల్ స్టీల్ వైర్ కోటెడ్‌తో ఫిక్స్‌డ్ నాట్ ఫెన్సింగ్ ఉపయోగించి 130 KMPH స్పీడ్ కొరకు ట్రాక్ పొడవున సేఫ్టీ ఫెన్సింగ్/ బౌండరీ వాల్ ఏర్పాటు (ఫేజ్ 1). **సుమారు టెండరు విలువ:** రూ. 3,49,55,718/- **బయానా:** రూ. 3,24,800/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలము:** 45 రోజులు.

క్ర.సం.05: ఇ-టెండరు నం. 154_W_SC_24_OT, పని పేరు: SW 1) ADEN/ TDU సబ్‌డివిజన్‌లో బిడ్జ్ ప్రొటెక్టివ్ పనులు. SW 2) ADEN/ VKB సబ్‌డివిజన్‌లో బిడ్జీలకు మరమ్మతులు మరియు బిడ్జ్ ప్రొటెక్టివ్ పనులు. **సుమారు టెండరు విలువ:** రూ. 3,00,89,863/- **బయానా:** రూ. 3,00,500/- **పూర్తి చేయు కాలం:** 9 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

క్ర.సం.06: ఇ-టెండరు నం. 155_W_SC_24_OT, పని పేరు: SW 1) వికారాబాద్: వికారాబాద్ జంక్షన్ వద్ద కమ్యూనిటీ హాల్ ప్రతిపాదిత నిర్మాణం. **SW 2)** ADEN/ VKB సబ్‌డివిజన్‌లో ఓవర్‌హెడ్ ట్యాంక్ మరియు కవర్ ఓవర్ ప్లాట్‌ఫాంలకు మరమ్మతులు. **సుమారు టెండరు విలువ:** రూ. 1,48,50,173/- **బయానా:** రూ. 2,24,300/- **పూర్తి చేయు కాలం:** 9 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

క్ర.సం.07: ఇ-టెండరు నం. 156_W_SC_24_OT, పని పేరు: WD-SC సెక్షన్: SW 1) జనరల్ మేనేజర్స్ వార్షిక భద్రతా తనిఖీ దృష్ట్యా ADEN/ VKB సబ్‌డివిజన్‌లో SSE/P.WAY/ VKB సెక్షన్‌లో ట్రాక్ క్వాలిటీ అప్‌కీపింగ్ నిమిత్తం శాండ్ హమ్ప్స్, బఫర్ స్టాప్స్, ఓవర్ షూట్ లైన్స్ స్టాండర్డైజేషన్, సెంట్రల్ డ్రెయిన్ పనులు, పాయింట్స్ మరియు క్రాసింగ్స్ స్లీపర్స్ రీ-స్పేసింగ్ మరియు ఇతర అనుబంధ భద్రతా పనులతో సహా యార్డ్స్‌కు మెరుగుదల. **SW 2)** జనరల్ మేనేజర్స్ వార్షిక భద్రతా తనిఖీ దృష్ట్యా ADEN/VKB సబ్‌డివిజన్‌లో SSE/P. WAY/LPI సెక్షన్‌లో ట్రాక్ క్వాలిటీ అప్‌కీపింగ్ నిమిత్తం శాండ్ హమ్ప్స్, బఫర్ స్టాప్స్, ఓవర్ షూట్ లైన్స్ స్టాండర్డైజేషన్, సెంట్రల్ డ్రెయిన్ పనులు, పాయింట్స్ మరియు క్రాసింగ్స్ స్లీపర్స్ రీ-స్పేసింగ్ మరియు ఇతర అనుబంధ భద్రతా పనులతో సహా యార్డ్స్‌కు మెరుగుదల. **సుమారు టెండరు విలువ:** రూ.2,92,04,133/- **బయానా:** రూ. 2,96,100/- **పూర్తి చేయు కాలం:** 6 నెలలు, **నిర్వహణ కాలము:** 6 నెలలు.

క్ర.సం.08: ఇ-టెండరు నం. 157_W_SC_24_OT, పని పేరు: WD-SC **సెక్షన్:** SW 1) జనరల్ మేనేజర్స్ వార్షిక భద్రతా తనిఖీ దృష్ట్యా ADEN/ TDU సబ్‌డివిజన్‌లో SSE/P.WAY/ SEM సెక్షన్‌లో ట్రాక్ క్వాలిటీ అప్‌కీపింగ్ నిమిత్తం శాండ్ హమ్ప్స్, బఫర్ స్టాప్స్, ఓవర్ షూట్ లైన్స్ స్టాండర్డైజేషన్, సెంట్రల్ డ్రెయిన్ పనులు, పాయింట్స్ మరియు క్రాసింగ్స్ స్లీపర్స్ రీ-స్పేసింగ్ మరియు ఇతర అనుబంధ భద్రతా పనులతో సహా యార్డ్స్‌కు మెరుగుదల. **SW 2)** జనరల్ మేనేజర్స్ వార్షిక భద్రతా తనిఖీ దృష్ట్యా ADEN/TDU సబ్‌డివిజన్‌లో SSE/P.WAY/ TDU సెక్షన్‌లో ట్రాక్ క్వాలిటీ అప్‌కీపింగ్ నిమిత్తం శాండ్ హమ్ప్స్, బఫర్ స్టాప్స్, ఓవర్ షూట్ లైన్స్ స్టాండర్డైజేషన్, సెంట్రల్ డ్రెయిన్ పనులు, పాయింట్స్ మరియు క్రాసింగ్స్ స్లీపర్స్ రీ-స్పేసింగ్ మరియు ఇతర అనుబంధ భద్రతా పనులతో సహాయార్డ్స్‌కు మెరుగుదల. **సుమారు టెండరు విలువ:** రూ.2,86,03,952/- **బయానా:** రూ. 2,93,100/- **పూర్తి చేయు కాలం:** 6 నెలలు, **నిర్వహణ కాలము:** 6 నెలలు.

క్ర.సం.09: ఇ-టెండరు నం. 158_NW_SC_24_OT, పని పేరు: SW-1- ఖానాపూర్ జంక్షన్: ఖానాపూర్ గూడ్స్ షెడ్ అభివృద్ధి, **SW-2:** ఉద్గిర్: UDGR వద్ద ప్రస్తుతమున్న గూడ్స్ షెడ్‌లో సదుపాయాలకు మెరుగుదల, (రెండు ప్యాకెట్ల విధానం), **సుమారు టెండరు విలువ:** రూ. 21,61,63,622/- **బయానా:** రూ. 12,30,900/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

క్ర.సం.10: ఇ-టెండరు నం. 159_N_SC_24_OT, పని పేరు: BPQ-KZJ & MAGH- GDCR సెక్షన్స్ (DN, UP & UD లైన్స్): Sr.DEN/N/SC పరిధిలో అనెగ్జర్ ప్రకారం కి.మీ.16.769 పొడవు కొరకు బల్లాస్ట్ డీప్ స్క్రీనింగ్ మరియు 25/30 Dmకు బల్లాస్ట్ కుషన్ పెంచుట మరియు రీకూప్‌మెంట్‌తో సహా CTR(S). **సుమారు టెండరు విలువ:** రూ. 2,84,90,195/- **బయానా:** రూ. 2,92,500/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలము:** లేదు.

1) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
2) బయానాను ఆన్‌లైన్ చెల్లింపులు/ BG ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
3) ఏ కారణాలు తెలుపకుండా టెండరును రద్దుచేయు హక్కు రైల్వేకు కలదు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.

A1167 Sr.DEN/కో-ఆర్డినేషన్/ సికింద్రాబాద్

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

తొలిసారి 83,000కు సెన్సెక్స్

ఇంట్రా-డేలో దాటిన సూచీ

1,440 పాయింట్ల వృద్ధితో రికార్డు హై 82,963 వద్ద ముగింపు

నిఫ్టీ సైతం 470 పాయింట్లు పెరిగి మొదటిసారి 25,389 దగ్గరకు

ఒక్కరోజే రూ.6.59 లక్షల కోట్లు ఎగిసిన మదుపరుల సంపద

తిరుపతి బాలాజీ భళా

మార్కెట్‌లోకి ప్రవేశించిన తొలిరోజే శ్రీ తిరుపతి బాలాజీ అగ్రో ట్రేడింగ్ కంపెనీ లిమిటెడ్ షేర్లు అదిరిపోయే లాభాలను సొంతం చేసుకున్నాయి. ఏకంగా 17.51 శాతం చొప్పున విలువను పెంచుకున్నాయి. ఇష్యూ ధర రూ.83గా ఉంటే బీఎస్ఈ లిస్టింగ్ రూ.92.90 వద్ద జరుగడం గమనార్హం. దీంతో ట్రేడింగ్ మొదట్లోనే 11.92 శాతం వృద్ధి దక్కింది. మదుపరులు ఈ షేర్లను కొనేందుకు విపరీతమైన ఆసక్తి చూపడంతో చివరకు రూ.97.54 వద్ద ముగిసింది. దీంతో 17.51 శాతం పెరిగినట్టైంది. గురువారం ట్రేడింగ్ సమయం ముగిసే నాటికి సంస్థ మార్కెట్ విలువ రూ.795.64 కోట్లుగా ఉన్నది. కెమికల్స్, అగ్రోకెమికల్స్, ఫుడ్ మైనింగ్, వేస్ట్ డిస్పోజల్ ఇండస్ట్రీ, వ్యవసాయ పరిశ్రమలు, లూబ్రికెంట్స్, వంటనూనెలు తదితర రంగాల్లో ఈ సంస్థ వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయి.

467 లక్షల కోట్లకు..

స్టాక్ మార్కెట్ల భారీ లాభాలతో మదుపరుల సంపద కూడా అంతే స్థాయిలో ఎగిసింది. గురువారం ఒక్కరోజే బీఎస్ఈలో నమోదైన కంపెనీల మార్కెట్ విలువ రూ.6,59,895.19 కోట్లు పెరిగి రూ.4,67,36,045.21 కోట్ల (5.57 ట్రిలియన్ డాలర్ల)కు చేరింది. వచ్చే వారం జరిగే పాలసీ సమీక్షలో ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లకు కోత పెడుతుందన్న అంచనాలు.. దాదాపు అన్ని షేర్లకు కొనుగోళ్ల మద్దతునిచ్చాయని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ రిసెర్చ్ విభాగం సీనియర్ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ తాప్సీ అన్నారు.

ముంబై, సెప్టెంబర్ 12: దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం రికార్డులతో హోరెత్తించాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ.. రెండూ సరికొత్త ఇంట్రా-డే, క్లోజింగ్ హైలను నమోదు చేశాయి. ఉదయం ఆరంభం నుంచే దూకుడు మీదున్న మదుపరులు.. పెట్టుబడులకు పెద్దపీట వేస్తూపోయారు. ఈ క్రమంలోనే మార్కెట్లు పరుగులు పెట్టాయి. ఒకానొక దశలో సెన్సెక్స్ తొలిసారి 83,000 స్థాయిని అధిగమించింది. ఆఖరి గంటలో జరిగిన ట్రేడింగ్‌లోనైతే 1,593.03 పాయింట్లు లేదా 1.95 శాతం ఎగిసి మునుపెన్నడూ లేనివిధంగా 83,116.19 వద్దకు వెళ్లింది. అయితే ఇన్వెస్టర్లు అమ్మకాల ఒత్తిడికి లోనవడంతో చివరకు 1,439.55 పాయింట్లు లేదా 1.77 శాతం పెరుగుదలతో ఆల్‌టైమ్ హై 82,962.71 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 470.45 పాయింట్లు లేదా 1.89 శాతం ఎగబాకి లైఫ్‌టైమ్ హై 25,388.90 వద్ద నిలిచింది. అయినప్పటికీ ఇంట్రా-డేలో 514.9 పాయింట్లు లేదా 2 శాతం పుంజుకొని మొదటిసారి 25,433.35 స్థాయిని తాకింది.

రంగాలవారీగా..

బుల్ రన్‌తో దాదాపు అన్ని రంగాల షేర్లు లాభాల్లోనే స్థిరపడ్డాయి. రంగాలవారీగా చూస్తే.. మెటల్ ఇండెక్స్ అత్యధికంగా 3.05 శాతం పెరిగింది. టెలికం (2.61 శాతం), విద్యుత్తు (2.02 శాతం), ఆటో (1.99 శాతం), యుటిలిటీస్ (1.93 శాతం), కమోడిటీస్ (1.85 శాతం) షేర్లూ రాణించాయి. షేర్లలో భారతీ ఎయిర్‌టెల్, ఎన్టీపీసీ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, ఎల్అండ్‌టీ, టాటా స్టీల్, ఎస్బీఐ, కొటక్ మహీంద్రా బ్యాంక్ ఆకట్టుకున్నాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 1.32 శాతం, స్మాల్‌క్యాప్ 0.79 శాతం చొప్పున పెరిగాయి.

కలిసొచ్చిన గ్లోబల్ ట్రెండ్

యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్‌లు వడ్డీరేట్లను తగ్గించబోతున్నాయన్న సంకేతాలు.. అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లలో ఒక్కసారిగా ఉత్సాహాన్ని తెచ్చిపెట్టాయి. ఈ జోష్ దేశీయ స్టాక్ మార్కెట్లలోనూ కనిపించిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రిసెర్చ్ విభాగం అధిపతి వినోద్ నాయర్ తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషించారు. ఇక విదేశీ మదుపరుల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన పెట్టుబడులు కూడా ఈక్విటీ మార్కెట్లను పరిగెత్తించాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, హాంకాంగ్ సూచీలు భారీగా పెరిగాయి. చైనా సూచీ మాత్రం స్వల్పంగా నష్టపోయింది. ఐరోపా మార్కెట్లూ ఆకర్షణీయ లాభాల్లోనే ట్రేడ్ అవుతున్నాయి.

జీసీసీల అడ్డా తెలంగాణ: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నమస్తే తెలంగాణ): జీఎఫ్ లైఫ్ టెక్ కొత్త గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ) ప్రారంభంతో తెలంగాణ.. ప్రపంచ స్థాయి సాంకేతిక, నూతన పరిశోధనల గమ్యస్థానంగా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ సెంటర్ వల్ల ప్రస్తుతం 200 మందికి ఉద్యోగాలు లభించాయని, వచ్చే మూడేండ్లలో ఈ సంఖ్య 500 దాటగలదన్న విశ్వాసాన్ని కనబర్చారు. గచ్చిబౌలి విప్రో సర్కిల్ వద్ద ఏర్పాటైన జీఎఫ్ లైఫ్ టెక్ జీసీసీని గురువారం మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఈ కేంద్రం నుంచి జీఎఫ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ కస్టమర్లకు అత్యుత్తమ సేవలను అందించగలుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఒక్కరోజే రూ.2,000 పెరిగిన వెండి ధర

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: వెండి ధరలు గురువారం భారీ ఎత్తున పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఒక్కరోజే కిలో రూ.2,000 ఎగబాకి రూ.87,000 పలికింది. ఈ మేరకు అఖిల భారత సరఫా అసోసియేషన్ వెల్లడించింది. హైదరాబాద్‌లోనూ ధరలు ఇదే స్థాయిలో కదలాడుతున్నాయి. మరోవైపు బంగారం ధర తగ్గింది. 24 క్యారెట్ తులం రూ.250 దిగి రూ.74,350గా ఉన్నది. 22 క్యారెట్ రూ.74,000గా నమోదైంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ రూ.73,150గా ఉంటే, 22 క్యారెట్ 10 గ్రాములు రూ.67,050గా ఉన్నది. బుధవారంతో చూస్తే రూ.100 మేర ధరలు తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు గోల్డ్ 2,547.70 డాలర్లు, సిల్వర్ 29.16 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతున్నాయి.

ప్రాజెక్ట్ ఇంక్లూజన్‌తో మహిళలకు చేయూత: వీ-హబ్

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 12 (నమస్తే తెలంగాణ): పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు మహిళలకు చేయూతనిచ్చేలా ప్రాజెక్ట్ ఇంక్లూజన్ ఎంతగానో సహకరిస్తుందని వీ-హబ్ సీఈవో సీతా పల్లాచొల్ల తెలిపారు. గురువారం ఇక్కడి వీ-హబ్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రాజెక్ట్ ఇంక్లూజన్ కార్యక్రమానికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వీ-హబ్ కృషి చేస్తున్నదన్నారు. అదేవిధంగా మహిళలు ఆంత్రప్రెన్యూర్లుగా ఎదిగేందుకు తోడ్పాటును అందిస్తున్నామని వివరించారు. కాగా, మోడల్ ఎంఎస్ఎంఈల అభివృద్ధి, స్థాపనకు 6 నెలలపాటు ప్రాజెక్ట్ ఇంక్లూజన్ సాగుతుందని సీత స్పష్టం చేశారు. దీనికి రీసస్టైనబులిటీ సంస్థ సీఎస్ఆర్ భాగస్వామిగా ఉందని వెల్లడించారు.

ప్లాస్టో ప్లాంట్‌లో రెన్యువబుల్ ఎనర్జీనే

హైదరాబాద్, సెప్టెంబర్ 12: ప్లాస్టిక్ నీటి ట్యాంకులు, పైపులు, ఫిట్టింగ్స్ తయారీలో ప్రముఖ సంస్థగా ఉన్న ఆర్సీ ప్లాస్టో ట్యాంక్స్ అండ్ పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్.. తమ తయారీ కేంద్రాన్ని పూర్తిగా రెన్యువబుల్ ఎనర్జీతోనే నడిపిస్తున్నది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో 52 ఎకరాల్లో ఉత్పాదక కేంద్రం ఉన్నది. దీని నెలవారీ ఉత్పత్తి సామర్థ్యం 20 కోట్ల లీటర్ల వాటర్ ట్యాంకులు. కాగా, నాగ్‌పూర్ ప్లాంట్ 100 శాతం రెన్యువబుల్ ఎనర్జీ ఆధారిత మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌గా మారడానికి సమీపంలోగల నందూర్బార్‌లోని రెండు విండ్‌మిల్స్‌లో తయారైన గ్రీన్ ఎనర్జీనే దోహదం చేసినట్టు సంస్థ తెలిపింది.

మందగమనంలో పారిశ్రామికోత్పత్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: దేశీయ పారిశ్రామికోత్పత్తి మందగించింది. ఈ ఏడాది జూలైలో పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) 4.8 శాతానికే పరిమితమైంది. నిరుడు జూలైలో 6.2 శాతంగా ఉండటం గమనార్హం. తయారీ, గనుల రంగాల పేలవ ప్రదర్శనే ఈ క్షీణతకు కారణమని గురువారం విడుదల చేసిన అధికారిక గణాంకాల్లో సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖ పేర్కొన్నది. గతంతో పోల్చితే గనుల రంగంలో ఉత్పాదకత 10.7 శాతం నుంచి 3.7 శాతానికి, తయారీ రంగంలో 5.3 శాతం నుంచి 4.6 శాతానికి దిగజారింది. మరోవైపు రిటైల్ ద్రవ్యోల్బణం ఆగస్టులో స్వల్పంగా పెరిగి 3.65 శాతంగా నమోదైంది. అంతకుముందు జూలైలో 3.6 శాతంగా ఉన్నది.

విద్యార్థి సంఘాల ఆందోళన

- విద్యార్థినులపై దాడిచేసిన పీఈటీని సస్పెండ్ చేయాలని డిమాండ్

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 12: తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మకాలనీలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో విద్యార్థినులపై దాడి చేసిన పీఈటీ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్వీ, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ, జై భీం ఆర్మీ సంఘాల నేతలు గురువారం కళాశాలకు చేరుకుని ఆందోళన చేశారు. విద్యార్థులపై దాడిచేసిన పీఈటీ జ్యోత్స్నపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రిన్సిపాల్‌ను కూడా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల ఆందోళనతో ఉద్రిక్తంగా మారగా, సీఐ మొగిలి,ఎస్ఐ సుధాకర్, పోలీసుసిబ్బంది చేరుకుని శాంతింపజేశారు.

కళాశాల ఎదుట ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర నేత రవిగౌడ్, విద్యార్థి సంఘాల నేతలు

పీఈటీపై కేసు పెట్టాలి

- బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు రవిగౌడ్

గురుకుల పాఠశాలలో విద్యార్థినులపై దాడి చేసిన పీఈటీపై కేసు నమోదు చేసి, ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ డిమాండ్ చేశారు. కళాశాల ఎదుట విద్యార్థి సంఘాలతో కలిసి ఆందోళన చేశారు. పీఈటీ జ్యోత్స్న పెట్టే ఇబ్బందులను భరించలేక విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేశారన్నారు. కాంగ్రెస్ సర్కార్ విద్య, విద్యార్థులపై చిన్నచూపు చూస్తున్నదని, ఇది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలను పునరావృతం కాకుండా చూడాలని, బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తామని హెచ్చరించారు. ఆందోళనలో మట్ట శ్రీనివాస్, సాయి, శ్రీనివాస్, వెంకటేశ్, నవీన్ పాల్గొన్నారు.

రేపటి నుంచి ఎనీమియా నిర్ధారణ పరీక్షలు

- కలెక్టర్ ఆదేశాల మేరకు షెడ్యూల్ ప్రకటించిన జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం

కలెక్టరేట్, సెప్టెంబర్ 12 : జిల్లాలోని మహిళా శిశు సంక్షేమ శాఖకు చెందిన 587 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతలు, బాలికలు, పిల్లలకు రేపటి నుంచి ఎనీమియా నిర్ధారణ పరీక్షలు చేసేందుకు కార్యాచరణ సిద్ధమైంది. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వైద్యారోగ్య శాఖ, డీఆర్డీవో, పంచాయతీరాజ్, విద్యాశాఖ సంయుక్తంగా ఈ ప్రక్రియ చేపట్టనుంది. జిల్లాలో ఎనీమియా లోపంతో గర్భిణులు, బాలింతలు, బాలికలు, పిల్లలు ఉండకూడదనే సదుద్దేశంతో కలెక్టర్ ఆదేశాలమేరకు జిల్లా అధికారయం త్రాంగం నిర్ధారణ పరీక్షలు చేసేందుకు సిద్ధమైంది.

ఐదు రోజులు.. 587 కేంద్రాలు..

ఈనెల 14, 17, 18, 19, 20 తేదీల్లో జిల్లాలోని సిరిసిల్ల, ఇల్లంతకుంట, గంభీరావుపేట, ముస్తాబాద్, తంగళ్లపల్లి వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి, కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి, వేములవాడ రూరల్, వేములవాడ అర్బన్ మండలాల్లో పరీక్షలు చేయనున్నారు.

54,276 మందికి..

సిరిసిల్ల ప్రాజెక్టు పరిధిలో మొత్తం గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు పిల్లలు, 10 నుంచి 19 ఏండ్ల లోపు బాలికలు మొత్తం 34,267 మంది ఉన్నారు. వేములవాడ ప్రాజెక్టు పరిధిలో మొత్తం గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు పిల్లలు, 10-9 ఏండ్ల లోపు బాలికలు మొత్తం 20,009 మంది ఉన్నారు.

ఏఎన్ఎంలు, ఆశ క్యాకర్తల ఆధ్వర్యంలో..

గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు లోపు పిల్లలు, 10 నుంచి 19 ఏళ్లలోపు బాలికలకు ఆయా అంగన్‌వాడీ కేంద్రాల వద్ద ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తల ఆధ్వర్యంలో ఎనీమియా నిర్ధారణ పరీక్షలు చేయాలని, సంబంధిత పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షించాలని, శిబిరాల సమాచారం విద్యా శాఖ సీఆర్పీలు లబ్ధిదారులకు చేరవేయాలని సూచించారు.

బావిలో పడిని నెమలిని కాపాడిన ఫారెస్ట్ అధికారులు

చందుర్తి, సెప్టెంబర్ 12: మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయ శివారులో వ్యవసాయ బావిలో పడ్డ నెమలిని ఫారెస్ట్ అధికారులు కాపాడారు. రెండు రోజుల క్రితం వ్యవసాయ బావిలో పడిని నెమలిని గమనించిన రైతులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు గురువారం వ్యవసాయ బావి నుంచి నెమలిని బయటకు తీసి, ప్రథమ చికిత్స అందించి అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. ఇక్కడ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాజశేఖర్, ఇబ్బంది సలీం, శంకర్ ఉన్నారు.

ఫలించిన నేతన్నల పోరాటం

- దిగొచ్చిన రాష్ట్ర సర్కారు
- రూ.290 కోట్లు బకాయిలు విడుదల
- కోటి 30 లక్షల చీరెలకు ఆర్డర్లు ఇస్తామని మాత్రమే ప్రకటించిన సీఎం
- ఊసే లేని వర్క్ టూ ఓనర్ పథకం, విద్యుత్ సమస్య

సమస్యలు పరిష్కరించాలంటూ నేతన్నలు చేసిన పోరాటంతో రాష్ట్ర సర్కారు దిగొచ్చింది. త్రిఫ్ట్ పథకం కింద రావాల్సిన రూ.290 కోట్లను విడుదల చేసింది. చేతి నిండా పని కల్పించడానికి కోటి 30 లక్షల చీరెల ఆర్డర్లు ఇచ్చేందుకు ముందుకొచ్చింది. రూ.30 కోట్ల రుణమాఫీ చేస్తామంటూ సీఎం ప్రకటించడం కాస్త ఊరట కలిగించినా, శాశ్వత ఉపాధి కల్పించే వర్క్ టూ ఓనర్ పథకం ప్రారంభంపై, పరిశ్రమ ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్య పరిష్కారం గురించి చెప్పకపోవడంతో కార్మిక వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నది.

సంతోషం వ్యక్తం చేస్తున్న నేతన్నలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 12 (నమస్తే తెలంగాణ) : అన్నం పెట్టే రైతన్న తర్వాత ఆత్మగౌరవం కాపాడే నేతన్నలకు గత కేసీఆర్ ప్రభుత్వం చేయూతనిచ్చింది. బతుకమ్మ చీరెల ఆర్డర్లతో బతుకులకు భరోసా కల్పించింది. 2014కి ముందు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిన వస్త్ర పరిశ్రమకు దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసింది. తద్వారా పరిశ్రమ అభివృద్ధిలో పరుగులు పెట్టి స్వరాష్ట్రంలోని వారికే కాకుండా దేశంలోని పలు రాష్ర్టాల కార్మికులకు ఉపాధి కల్పించింది. అయితే, గతేడాది సర్కారు మారడంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది. సాంచాలకు కాంగ్రెస్ సర్కారు సంకెళ్లు వేసింది. దీంతో పనిలేక కుటుంబ పోషణ భారమై రాష్ట్ర వ్యాప్తంగా 12 మంది కార్మికులు నూలు పోగులను ఉరితాళ్లుగా పేనుకుని ఆత్మహత్య చేసుకున్నారు. తమను ఆదుకోవాలంటూ ఆసాములు, కార్మికులు, యజమానులు ఒక్కటై జేఏసీగా ఏర్పడి సర్కారుపై పోరుకు సిద్ధమయ్యారు. దీంతో పరిశ్రమకు, నేతన్నలకు రావాల్సిన రూ.వందల కోట్ల బకాయిలు విడుదల చేయకుండా అడ్డుకున్నది. దీంతో ఆగ్రహించిన నేతన్న గర్జించాడు. ఏప్రిల్ 5న సిరిసిల్ల ప్రభుత్వ కళాశాల మైదానంలో నేతన్న గర్జన పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించారు. కార్మిక సంఘాలు, ఆసాములు, యజమానులు, కార్మికులు, ప్రతిపక్షాలు ఏకమై నేతన్నకు వెన్నుదన్నుగా నిలిచి పోరాటం చేశాయి. అయినా, సర్కారు స్పందించలేదు. దీంతో జూలై 21 నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు రిలే నిరసన దీక్షలు చేపట్టారు. అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన దీక్షలను సైతం సర్కారు కుట్రలు పన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నించింది. దీక్షా స్థలిలో వేసుకున్న టెంట్లను తొలగించి వేసింది. అయినా, నేతన్నలు మనో స్థైర్యం కోల్పోలేదు. ఎనిమిది నెలలుగా మొండి వైఖరి అవలంబించిన సర్కారుపై పోరు ఉధృతం చేయడంతో పార్లమెంటు ఎన్నికల ముందు మంత్రులు వచ్చి ఆదుకుంటామంటూ హామీ ఇచ్చారు. నామ్‌కే వాస్తే కొంత బకాయిలు విడుదల చేసి చేతులు దులుపుకున్నారు. ఇదిగో ఆర్డర్లు.. అదిగో ఆర్డర్లు అంటూ దాటవేసే ప్రయత్నం చేశారు. తీరా సిరిసిల్లలో తయారైన బతుకమ్మ చీరెలు సూరత్‌లో కిలోల చొప్పున కొనుక్కొచ్చారంటూ హేళన చేశారు.

పోరాటానికి దిగొచ్చిన సర్కారు

నేతన్నల పోరాటంతో దిగొచ్చిన సర్కారు ఆగమేఘాల మీద హైదరాబాద్‌లో నేతన్నలతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూం టెక్నాలజీ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం లలితా కళాతోరణంలో జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి నేతన్నలకు చీరెల తయారీ ఆర్డర్లు ఇస్తామని ప్రకటించారు. అలాగే, నేతన్నలకు పొదుపు (త్రిఫ్ట్) పథకం కింద రావాల్సిన రూ.290 కోట్లను విడుదల చేశారు. బతుకమ్మ చీరెలకు అంత పెట్టుబడి పెట్టలేమని, రాష్ట్రంలోని 63 లక్షల మంది స్వయం సహాయక బృందాల మహిళలకు సంవత్సరానికి రెండు చీరెల చొప్పున కోటీ 30 లక్షల చీరెలు అందమైన డిజైన్లతో తయారీ ఆర్డర్లు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.

ఊసేలేని వర్క్ టూ ఓనర్ పథకం

కార్మికుడినే యజమానిగా మార్చాలన్న గొప్ప సంకల్పంతో గత కేసీఆర్ ప్రభుత్వం వర్క్ టూ ఓనర్ పథకాన్ని ప్రవేశ పెట్టింది. ప్రతి కార్మికుడికి అధునాతనమైన నాలుగు సాంచాలు ఇవ్వాలని నిర్ణయించింది. మొదటి విడుతలో 1104 మంది కార్మికుల కోసం వర్క్‌షెడ్లను అపారెల్ పార్కులో నిర్మించింది. ఈ పథకం ప్రారంభిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెపుతారని ఆశతో ఎదురు చూసిన నేతన్నలకు నిరాశే మిగిలింది. వర్క్ టూ ఓనర్ పథకం గురించి ఊసే ఎత్తలేదు. ప్రస్తుతం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు విద్యుత్ సమస్య గుదిబండగా మారింది. మూడో కేటగిరీలో నుంచి నాలుగో కేటగిరీకి మారింది. దీంతో విద్యుత్ బిల్లులు భారమై సాంచాలను అమ్ముకునే పరిస్థితిలో యజమానులున్నారు. ఈ క్రమంలో ఈ సమస్యపై సభలో ఒక్క మాట కూడా చెప్పకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కాగా, చీరెలకు సంబంధించి డిజైన్ల రూపకల్పన చేస్తున్నట్లు చెప్పారు. సీఎం చేసిన ప్రకటనతో సిరిసిల్ల నేతన్నలకు ఎంత వరకు ఆర్డర్లు ఇస్తారన్నది మాత్రం ప్రకటించలేదు.

నేతన్నల పోరాటంతోనే సభ



నేతన్నలు, కార్మిక సంఘాలు, ఆసాములు, యజమానుల ఆధ్వర్యంలో ఏర్పడ్డ జేఏసీ చేసిన పోరాటం వల్లే సర్కారు సభ ఏర్పాటు చేసింది. ఎనిమిది నెలలుగా నిరంతరం పోరాటం చేయాల్సి వచ్చింది. అన్ని పార్టీలు పోరాటానికి మద్దతు తెలిపాయి. ఉపాధి లేక 12 మంది కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. చీరెల ఆర్డర్లు ఇస్తామని చెప్పడం సంతోషమే. అయినప్పటికీ ప్రధానమైన డిమాండుగా ఉన్న విద్యుత్ సమస్య పరిష్కరిస్తామని సీఎం చెప్పకపోవడం నిరాశ పరిచింది. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన వర్క్ టూ ఓనర్ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు చెపుతారని ఎంతో ఆశగా ఎదురు చూశాం. ఆ విషయం చెప్పక పోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గత కేసీఆర్ ప్రభుత్వం నేతన్నల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలన్నింటినీ యథావిధిగా కొనసాగించాలి.

-మూషం రమేశ్, తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు

బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై దాడి అమానుషం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 12 : సహచర ఎమ్మెల్యే అని చూడకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై అరికపూడి గాంధీ అనుచరులతో గురువారం హైదరాబాద్‌లో దాడి చేయడం అమానుషమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో గెలిచి పార్టీకే వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన గాంధీని బీఆర్ఎస్ కండువా కప్పుకుని కేసీఆర్ వద్దకు తీసుకువెళ్తామని కౌశిక్ రెడ్డి చెప్పడం నేరమా అన్ని ఆయన ప్రశించారు. కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ కార్యకర్తలతో కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడిచేసి, ధ్వంసం చేయడం బాధాకరమని తెలిపారు. రానున్న రోజుల్లో దీనికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. బాధ్యులైన వారిపై కేసులు పెట్టి ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని, లేకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.